క్లుప్తంగా

'మంగళగిరి' సమన్వయకర్తకు అభినందన



సమన్వయకర్త మురుగుడు లావణ్యను అభినందిస్తున్న పంచుమర్తి లక్ష్మీభీమేష్

అక్కిరెడ్డిపాలెం: వైఎస్సార్‌సీపీ మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తగా పద్మశాలి వర్గం నుంచి నూతనంగా నియామకమైన మురుగుడు లావణ్యకు ఆటోనగర్ పారిశ్రామిక వేత్త, చేనేత పద్మశాలి సమన్వయకర్త, రాష్ట్ర బీసీ నాయకుడు పంచుమర్తి లక్ష్మీభీమేష్ అభినందనలు తెలిపారు. ఆదివారం మంగళగిరిలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, వ్యాపారవేత్త మురుగుడు సత్యం, వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా 'చదువంటే మాకిష్టం'



కథల పుస్తకాలు చదువుతున్న విద్యార్థులు

పెదగంట్యాడ: స్థానిక శాఖా గ్రంథాలయంలో ఆదివారం చదువంటే మాకిష్టం కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రంథాలయ శాఖాధికారి రమణ విద్యార్థులతో కథలు పుస్తకాలు చదివించి.. అందులోని నీతిని బోధించారు.

వినికిడి సమస్యలపై నిర్లక్ష్యం వద్దు



కిమ్స్ ఐకాన్‌లో వినికిడి పరీక్షలు చేస్తున్న డాక్టర్ సాయిబలరామకృష్ణ

అక్కిరెడ్డిపాలెం: అంతర్జాతీయ వినికిడి దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం షీలానగర్‌లోని కిమ్స్ ఐకాన్ ఆస్పత్రిలో వినికిడి పరీక్షలు నిర్వహించారు. ఈఎన్‌టీ వైద్యుడు డాక్టర్ సాయి బాలరామకృష్ణ 40 నుంచి 50 మందికి ఉచిత వినికిడి పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరికి వినికిడి సామర్థ్యం పుట్టుకతోనే ఉండదని, అలాంటి వారిని వదిలేయకుండా కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్స చేయిస్తే చక్కగా వినగలగడమే కాకుండా మాట్లాడే అవకాశం వస్తుందన్నారు. వినికిడి సమస్యలను నిర్లక్ష్యం చేయడం ద్వారా చిన్నారులు వినలేకపోవడం, మాటలు రాకపోవడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు. శిశువు జన్మించిన వెంటనే వినికిడి పరీక్షలు చేయడం ద్వారా సమస్యలు ముందుగానే గుర్తించవచ్చని చెప్పారు.

ఘనంగా సామూహిక సరస్వతీ పూజ



సరస్వతీ పూజలో పాల్గొన్న పిల్లలు, తల్లిదండ్రులు

ఉక్కునగరం: సెక్టర్–3 కాంప్లెక్స్‌లోని వరసిద్ధి వినాయక ఆలయంలో ఆదివారం రాత్రి సామూహిక సరస్వతీ పూజ ఘనంగా నిర్వహించారు. ఆలయ 18వ వార్షికోత్సవం సందర్భంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా వేకువ జామున పంచామృతాభిషేకం చేశారు. ఆలయ ప్రధానార్చకుల ఆధ్వర్యంలో పిల్లలు పెద్ద సంఖ్య పెన్నులతో పూజలు చేశారు. ఈ నెల 9న అన్న సమారాధన నిర్వహించనున్నారు. ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



పెదమడకలో పల్స్ పోలియోలో పాల్గొన్న గెద్దాడ సత్యవతి తదితరులు



68వ వార్డులో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న కార్పొరేటర్ గుడివాడ అనూష



85వ వార్డులో పోలియో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి



బీసీ కాలనీలో చిన్నారికి చుక్కల మందు వేస్తున్న నక్కా రమణబాబు

రెండు చుక్కలతో చక్కని జీవితం



పెదగంట్యాడ పీహెచ్‌సీలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న మేయర్ హరివెంకటకుమారి

- 0–5 ఏళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు తప్పక వేయించండి
- మేయర్ గొలగాని హరివెంకటకుమారి, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

పెదగంట్యాడ: సమాజం నుంచి అంగవైకల్యాన్ని పారదోలేందుకు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని మేయర్ గొలగాని హరివెంకటకుమారి అన్నారు. మండలంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో విజయవంతమైంది. పెదగంట్యాడ పీహెచ్‌సీలో మేయర్, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు, చక్కని జీవితానికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. గాజువాక నియోజకవర్గ పరిధిలో 219 పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేశామని, 40 వేల మంది చిన్నారులకు చుక్కల మందు వేయిస్తున్నామని తెలిపారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్ల లోపు పిల్లల వరకూ పోలియో చుక్కలు వేయించాలని కోరారు. కార్యక్రమంలో జీవీఎంసీ మెడికల్ ఆఫీసర్ రమేష్, ఏఎంవోహెచ్ డాక్టర్ కిరణ్‌కుమార్, నాయకులు దొడ్డి రమణ, మంత్రి శంకరనారాయణ, గొందేశి శ్రీనివాసరెడ్డి, ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ రమేష్‌బాబు, హేమలత పాల్గొన్నారు.

➡ పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని 77వ వార్డు కార్పొరేటర్ బట్టు సూర్యకుమారి పిలుపునిచ్చారు. దేవాడ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు రవీంద్ర, ప్రదీప్ ప్రసాద్‌రాజా తదితరులు పాల్గొన్నారు.



చిన్నారికి చుక్కల మందు వేస్తున్న వైఎస్సార్‌సీపీ గాజువాక సమన్వయకర్త ఉరుకూటి చందు

లక్ష్యాన్ని మించి పోలియో చుక్కలు

గాజువాక: గాజువాక పీహెచ్‌సీ పరిధిలో సిబ్బంది తమ లక్ష్యాలను దాటి చిన్నారులకు చుక్కల మందును పంపిణీ చేశారు. పీహెచ్‌సీ పరిధిలోని 22 బూత్‌ల ద్వారా 3,791 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాల్సి ఉండగా 3,880 మందికి వేసినట్టు సిబ్బంది తెలిపారు. 102 శాతం లక్ష్యాన్ని సాధించినట్టు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఎం.సుధాకర్ తెలిపారు. వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ గాజువాక సమన్వయకర్త ఉరుకూటి చందు, కార్పొరేటర్లు రాజాన రామారావు, మహ్మద్ ఇమ్రాన్, బొడ్డు నర్సింహపాత్రుడు, ఎ.జె.స్టాలిన్, భూపతిరాజు సుజాత, నాయకులు సిరట్ల శ్రీనివాస్, పల్లా చినతల్లి తదితరులు చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. కార్యక్రమాలను ఆంధ్ర వైద్య కళాశాల అధికారి డాక్టర్ వందన పర్యవేక్షించారు. పీహెచ్‌సీ సామాజిక ఆరోగ్యాధికారి పి.నాగ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



పోలియో చుక్కలు వేస్తున్న కార్పొరేటర్ రాజాన రామారావు

అంగవైకల్యాన్ని జయించవచ్చు

అక్కిరెడ్డిపాలెం: రెండు చుక్కల పోలియో మందు తో అంగవైకల్యాన్ని జయించవచ్చని 68వ వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష అన్నారు. 68వ వార్డు మింది, అక్కిరెడ్డిపాలెం, రాంనగర్, గుడివాడ అప్పన్నకాలనీ ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో చిన్నారులకు ఆమె పోలియో చుక్కలు వేశారు. పలువురికి పోలియోపై అవగాహన కల్పించారు. వైఎస్సార్‌సీపీ నగర ప్రధాన కార్యదర్శి సంగ్రాన నూకరాజు, నాయకులు ఈటి సురేష్, రెడ్డిపల్లి చిట్టిబాబు, ఆదిబాబు, టైలర్ ప్రసాద్, సచివాలయం, పీహెచ్‌సీ, ఆశా వర్కర్లు సిబ్బంది పాల్గొన్నారు.

85, 87 వార్డుల్లో పల్స్ పోలియో

అగనంపూడి: నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు తప్పనిసరిగా పిల్లలకు అందివ్వాలని 85వ వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి అన్నారు. వార్డులోని లంకెలపాలెం పట్టణ ఆరోగ్య కేంద్రం ఆవరణలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ జీసీఎస్–2 కో ఆర్డినేటర్ ఇల్లపు ప్రసాద్, ఆస్పత్రి వైద్యురాలు డాక్టర్ దివ్య పాల్గొన్నారు.

➡ 85వ వార్డు బీసీ కాలనీలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి నక్కా రమణబాబు ప్రారంభించారు. వైద్య సిబ్బంది సంతోషి, డి.లక్ష్మి, తులసీ పాల్గొన్నారు.

➡ పెదమడక వార్డు సచివాలయ పరిధిలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని సచివాలయ కన్వీనర్ గెద్దాడ సత్యవతి ప్రారంభించారు. దువ్వాడ రైల్వే సేషన్ కన్సల్టెన్సీ కమిటీ సభ్యుడు కొలిపాక అప్పారావు, నాయకులు బలిరెడ్డి సత్యనారాయణ, గెద్దాడ సత్యనారాయణ పాల్గొన్నారు.



దేవాడలో చిన్నారికి చుక్కల మందు వేస్తున్న కార్పొరేటర్ బట్టు సూర్యకుమారి



చుక్కల మందు వేస్తున్న సిరట్ల శ్రీనివాస్



పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కోమటి శ్రీనివాసరావు

కూర్మన్నపాలెం: జీవీఎంసీ 87వ వార్డు ఎరుకల వీధి సచివాలయంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి కోమటి శ్రీనివాసరావు ప్రారంభించారు. వడ్లపూడి ఈశ్వరరావు, జెర్రిపోతుల ఈశ్వరరావు, కోమటి రమాదేవి, శీరపు నాగరాజు, కాండ్రేగుల రమణ, చట్టి రాము, కాండ్రేగుల మనోహర్, కర్రీ అంజి, ఏఎన్‌ఎం నిర్మల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ జెండా మళ్లీ ఎగరేద్దాం

- 'గాజువాక' సమన్వయకర్త ఉరుకూటి రామచంద్రరావు

గాజువాక: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గాజువాకలో వైఎస్సార్‌సీపీని భారీ మెజార్టీతో గెలిపిద్దామని ఆ పార్టీ సమన్వయకర్త ఉరుకూటి రామచంద్రరావు (చందు) పిలుపునిచ్చారు. 'సిద్ధం' పేరుతో గాజువాకలో ఆదివారం నిర్వహించిన పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలతోపాటు, అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేశారన్నారు. గాజువాకలో కూడా ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న హౌస్ కమిటీ సమస్యతోపాటు కర్ణవానిపాలెం, ఫార్మాసిటీ కాలనీ నిర్వాసితులకు పట్టాలు అందజేసి సమస్య పరిష్కరించారన్నారు. గతంలో ఏ ప్రభుత్వమూ ఈ విధంగా పెండింగ్ సమస్యలు పరిష్కరించలేదన్నారు. ఇంతటి అభివృద్ధి, సంక్షేమాన్ని అమలు చేసిన సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని జనం కోరుకుంటున్నారన్నారు. గాజువాక ఎమ్మెల్యేగా తనను, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

అభివృద్ధి, పథకాలే మళ్లీ గెలిపిస్తాయి

మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేస్తాయన్నారు. అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, రైతు భరోసా, డ్వాక్రా రుణాలు, వైఎస్సార్ ఆసరా, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ఆయన అందిస్తున్న పాలనను చూసి ఓర్వలేని చంద్రబాబు కుటిల రాజకీయాలకు తెరలేపారన్నారు. ఈ ఎన్నికల్లో ఎలాగైనా నెగ్గాలనే ఉద్దేశంతో అన్ని రాజకీయ పార్టీలతో పొత్తు పెట్టుకున్నారని, చివరకు రాష్ట్రానికి అన్యాయం చేసిన బీజేపీతోనూ చంద్రబాబు కలుస్తున్నారన్నారు. ఎల్ఐసీ, పోస్టల్, రైల్వేలను ప్రైవేట్‌పరం చేసిన బీజేపీ విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కూడా అమ్మేయడానికి పూనుకుందన్నారు. ప్రత్యేక హోదా, పోలవరానికి నిధులు, రైల్వే జోన్ ఇవ్వని బీజేపీతో కలవడం చంద్రబాబు దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. రానున్న ఎన్నికల్లో కూటమి పార్టీలను ప్రజలు తరిమికొట్టడం ఖాయమన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మహ్మద్ ఇమ్రాన్, రాజాన రామారావు, నాయకులు గుడివాడ లతీష్, ఉరుకూటి అప్పారావు, సిరట్ల శ్రీనివాస్, దొడ్డి రమణ, కోమటి శ్రీనివాస్, అప్పికొండ మహాలక్ష్మి నాయుడు, గండ్రెడ్డి మహాలక్ష్మి నాయుడు, పూర్ణానంద శర్మ, రెడ్డి జగన్నాథం, మొల్లి చిన్న, యువశ్రీ, వెలమల ఆదినారాయణ, చొప్పా నాగరాజు, ఈటి శ్యామలరావు, మెడికల్ బాబు, ఎన్నేటి రమణ, మార్పు శేషు, షౌకత్ అలీ, వేణుబాబు, వరదాడ చిట్టిబాబు, బోర సోమునాయుడు, పెదిరెడ్ల ఈశ్వరరావు, గంటిపిల్లి అమ్మోరు, మద్దాల అప్పారావు, ఓలేటి నూకరాజు, పేరం రామకృష్ణారెడ్డి, ఆచారి, గొందేశి అప్పలరెడ్డి, కటికల కల్పన, మంత్రి మంజుల తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న ఉరుకూటి చందు

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరిస్తే ఉపేక్షించం

- మేయర్ గొలగాని హరివెంకటకుమారి
- మహాపాదయాత్రకు సంఘీభావం

గాజువాక: విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరిస్తే ఉపేక్షించబోమని జీవీఎంసీ మేయర్ గొలగాని హరివెంకటకుమారి అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమం 1,116 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం చేపట్టిన మహాపాదయాత్రకు ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డితో కలిసి ఆమె సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా గాజువాకలో మేయర్ మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని, త్యాగాలతో సాధించుకున్న ఈ పరిశ్రమను ప్రభుత్వరంగంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ ఉద్యమానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పూర్తి మద్దతుగా ఉంటుందని చెప్పారు. స్థానికులు, రైతులు ఆనాడు ఎన్నో వేల ఎకరాల భూమిని స్టీల్‌ప్లాంట్ కోసం త్యాగం చేశారని, అలా సాధించుకున్న పరిశ్రమను ప్రైవేటీకరిస్తే సహించబోమని హెచ్చరించారు. ప్రధాని మోదీ సర్కారు అనేక ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరిస్తోందని, కొన్ని లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్న అతిపెద్ద కర్మాగారం విశాఖ ఉక్కును ప్రైవేటీకరిస్తామనడం దురదృష్టకరమన్నారు. కరోనాలాంటి కష్టకాలంలో కూడా విశాఖ ఉక్కుపరిశ్రమ ఎన్నో లాభాలను ఆర్జించిందన్నారు. కేంద్రం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ కార్మికుల పోరాటానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు.

మహాపాదయాత్రలో ఉరుకూటి చందు

మహాపాదయాత్రకు వైఎస్సార్‌సీపీ గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ఉరుకూటి రామచంద్రరావు(చందు) సంఘీభావం తెలిపారు. పాదయాత్రలో కార్మికులతోపాటు ఆయన పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ ఉద్యమానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం తొలినుంచీ అండగా ఉందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఉక్కు పరిశ్రమను ప్రభుత్వరంగంలోనే కొనసాగించాలని కోరుతూ అసెంబ్లీలో కూడా ప్రభుత్వం తీర్మానం చేసిందని, ప్రధానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రెండు సార్లు లేఖలు కూడా రాశారని గుర్తుచేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ స్థానిక నాయకులు పాల్గొన్నారు.



జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకు పాదయాత్ర చేస్తున్న పోరాట కమిటీ నాయకులు



పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగిరెడ్డి, సమన్వయకర్త ఉరుకూటి చందు

ఉచిత వైద్య శిబిరానికి స్పందన



వైద్య శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగిరెడ్డి తదితరులు

గాజువాక: అమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం గాజువాక హైస్కూల్ రోడ్‌లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. కార్యక్రమాన్ని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ప్రారంభించారు. మెడికవర్ ఆస్పత్రి సారథ్యంలో జరిగిన ఈ శిబిరంలో బీపీ, సుగర్, క్యాన్సర్, నేత్ర, దంత, చెవి సంబంధిత సమస్యలపై వైద్య సేవలు అందించినట్టు నిర్వాహకుడు భాస్కర్ తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు, మెడికవర్ ఆస్పత్రి వైద్యుడు రాహుల్, స్థానిక నాయకులు అయ్యల నాయుడు, గూటూరు శంకరరావు, పల్లా చినతల్లి, బొత్స దిలీప్, రాజా తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రకు సంఘీభావం

అక్కిరెడ్డిపాలెం: స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం నుంచి జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకు సాగిన మహా పాదయాత్రకు భెల్(హెచ్‌పీవీపీ) సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ కార్మిక సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. ఆదివారం మహా పాదయాత్ర జాతీయ రహదారి పక్కనున్న భెల్ ప్రవేశ గేటు వద్దకు రాగానే కార్మికులపై భెల్ కార్మిక సంఘ నాయకులు పూలు జల్లారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఇంటక్ ప్రధాన కార్యదర్శి ఉరుకూటి బాబూరావు, సిటు ప్రధాన కార్యదర్శి జి.టి.పి.ప్రకాష్, ఎస్.జగన్నాథరావు, సీతంనాయుడు, కె.విజయ్‌కుమార్, ఎస్.రామారావు, మురళీశ్వరరావు, కె.నారపురెడ్డి, ఆర్.జనార్దనరావు, కె.కేశ్య తదితరులు పాల్గొన్నారు.



సంఘీభావం తెలుపుతున్న భెల్ నాయకులు

'పోరాటాలతో ఉక్కు పరిశ్రమను కాపాడుకుంటాం'

కూర్మన్నపాలెం: ఎందరికో ఉపాధినిస్తున్న విశాఖ ఉక్కు పరిశ్రమను కార్మికులందరూ పోరాటాలతో కాపాడుకుంటారని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు పేర్కొన్నారు. కూర్మన్నపాలెం కూడలి వద్ద జరుగుతున్న ఉక్కు రిలే నిరాహార దీక్షలు ఆదివారం నాటికి 1,116వ రోజుకు చేరుకున్నాయి. సంస్థకు చెందిన పలు విభాగాల కార్మికులు, ఉక్కు నిర్వాసితులు పాల్గొన్నారు. ముందుగా స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కూర్మన్నపాలెం కూడలిలోని దీక్షా శిబిరం నుంచి నగరంలోని జీవీఎంసీ కార్యాలయం వద్ద గాంధీ విగ్రహం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ దేశ చరిత్రలో అనేక మంది ప్రధాన మంత్రులు ప్రభుత్వరంగ సంస్థలను నెలకొల్పి పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచారన్నారు. నేటి పాలకులు ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ పేదల జీవితాలను సర్వనాశనం చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ పెద్దలు విశాఖ ఉక్కుపరిశ్రమ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని విరమించుకోవాలని కోరారు.

'ఉక్కు' కార్మికుల జీతాల జాప్యం అన్యాయం

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ కార్మికులకు జీతాల చెల్లింపులో యాజమాన్యం కావాలనే జాప్యం చేస్తోందని, కార్మికులను ఇబ్బందులకు గురిచేయడం అన్యాయమని స్టీల్ ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు నీరుకొండ రామచంద్రరావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతీ నెలాఖరుకు జీతాల చెల్లింపు సంప్రదాయం కలిగిన ప్లాంట్‌లో యాజమాన్యం 3వ తేదీ వరకు జీతాలు ఎందుకు చెల్లించ లేదని ఆయన ప్రశ్నించారు. ఫిబ్రవరిలో సుమారు రూ.2 వేల కోట్లు సేల్స్ జరిగినప్పటికీ.. జీతాల చెల్లించకపోవడం కార్మికులను వేధించడమేనన్నారు. ఇలా ఐతే కార్మికులు ఏ విధంగా విధులు నిర్వహిస్తారన్నారు. కార్మికులను ఇబ్బందులకు గురిచేసేలా యాజమాన్యం వ్యవహరిస్తే ఐఎన్‌టీయూసీ చూస్తూ ఊరుకోదన్నారు.

22 మంది విద్యార్థులకు ఉద్యోగాలు

అగనంపూడి : దువ్వాడ విజ్ఞాన్ ఎంబీఏ కళాశాలకు చెందిన 22 మంది విద్యార్థులు క్యాంపస్ ఇంటర్వ్యూల్లో డీమార్ట్‌లో ఉద్యోగాలకు ఎంపికైనట్టు కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ డీన్ బొడే ప్రసాద్ తెలిపారు. ఇటీవల డీ మార్ట్ సంస్థ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించింది. 22 మంది రూ.4.75 లక్షల వార్షిక వేతనంతో డిపార్ట్‌మెంట్ మేనేజర్ ఉద్యోగాలకు ఎంపికయ్యారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె.సుధాకర్, రెక్టార్ వి.మధుసూధనరావు, ఎంబీఏ విభాగాధిపతులు బి.చంద్ర, ఎం.మురళీకృష్ణ, తదితరులు విద్యార్థులను అభినందించారు.



ఉద్యోగాలకు ఎంపికైన విజ్ఞాన్ ఎంబీఏ కళాశాల విద్యార్థులు

వేడుకగా కాపు వనభోజన ఉత్సవం



వనభోజన కార్యక్రమంలో మాట్లాడుతున్న చింతలపూడి వెంకట్రామయ్య

ఉక్కునగరం: కాపు వనభోజన ఉత్సవం ఆదివారం ఉక్కునగరంలో ఘనంగా జరిగింది. కృష్ణదేవరాయ గాజువాక కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉక్కునగరం నెహ్రూ పార్కులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గాజువాక ప్రథమ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నాయకుడు చింతలపూడి వెంకట్రామయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గాజువాకలో కాపు సామాజిక వర్గం అధికంగా ఉన్నందున రాజకీయంగా ఐక్యతతో ముందుకు సాగాల్సి ఉందన్నారు. సంఘ అధ్యక్షుడు జెర్రిపోతుల ముత్యాలు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో బీజేపీ నాయకులు కరణంరెడ్డి నరసింగరావు, 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు, సంఘ ప్రధాన కార్యదర్శి తలారి వెంకటరమణ, కర్ణం బాబూరావు, గోళ్లవిల్లి నూకరాజు, కర్ణంరెడ్డి రమణ, ముమ్మన అప్పారావు, డి.చెల్లారావు, జి.తాతారావు, జి.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



గాజువాక హైస్కూల్‌లో 2003-04 బ్యాచ్ టెన్త్ విద్యార్థుల సందడి

పెదగంట్యాడ: గాజువాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003–2004లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనంలో కలిశారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని, గత స్మృతులను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తామంతా అసోసియేషన్‌గా ఏర్పడి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. సహచర మిత్రులకు ఆర్థిక సాయం చేస్తున్నామని వివరించారు. భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నామన్నారు. ముందుగా తమతో కలసి చదువుకుని మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ మౌనం పాటించారు. పాఠశాల హెచ్‌ఎం మూర్తిని ఘనంగా సత్కరించారు.